Regd No. N. 45 / M. 3813

గోలకొండపత్రిక

103004

వార్షికధరలు

ఉద్యోగుల విషాదము వెల రూ ఆణాలు

సాయము కొరకు

మరల అచ్చుకాదు.

గోలకొండ పత్రికాలయం.

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౪ ● హైదరాబాదు దక్కన్ స్వభాను జ్యేష్ఠ బ॥ ౪ సోమవారము ● సంచిక ౧౩

తురీ్క, సిరియాల మధ్యసరిహద్దు మాయబడినది

రష్యా, జర్మనీల సంధిసంభాషణల వార్తల ఖండనము

రష్యాలో ఓరెల్ ప్రాంతమందు రష్యనుల పెద్దపోటు

రష్యా

[illegible]

ఇటలీయ నౌకాదళపు తిరుగుబాటు

[illegible]

తుర్కీ, సిరియాలమధ్య సరిహద్దుమూత

[illegible]

రష్యావారి యుద్ధ[illegible]

[illegible]

భారతదేశంలో నిర్బంధచర్యలు

[అ-ప్రె. మరియు యు-ప్రె.]

పెషావరు, జూన్ ౯

సరిహద్దురాష్ట్రపు కాంగ్రెసు సమితిలో ఒక సభ్యుడగు మహమ్మదు షరీఫ్ అఫ్జల్‌గారు రాష్ట్రమునుండి వెళ్లిపోవలెనని ఆజ్ఞ చేయబడినది. వారు కోహట్‌నుండి వచ్చుచుండగా శాసననిషిద్ధ చర్యలలో [illegible] నేరముల [illegible] అరెస్టుచేయబడి యుండిరి.

[illegible]

జర్మనీ, రష్యాల సంధి సంభాషణలు

[illegible]

షోలాపూరు, జూను ౧౧

[illegible]

అహమ్మదునగర్, జూను ౧౧

[illegible]

అమృతసర్, జూను ౧

[illegible]

కరాచి, జూను ౧౩

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ బ॥ ౮ సోమవారము

బట్టల ధరలు.

ఒక్క నెలదినాల క్రిందట బీహారు లోని పల్లెపడుచు లిద్దరు నాలుగు రూపాయిలు పట్టుకొని పట్నంపోయి ఒక చీర యివ్వండయ్యా అని దుకాణాలలో విచారించినారు. ౧౨ రూపాయిలలోపల అయితే మాట్లాడవద్దు అనుకేకలు అంతటా విన బడెనవి. పల్లెపడుచు దిగ్భ్రమచెంది నారు. బట్టలు లేకుంటే బిత్తల మెట్లుండేది? మానంపోయిన తరువాత ప్రాణం ఎందుకు?, ఇంకా ఎనిమిది రూపాయిలెక్కడనుంచి తేవలెను. కూటికే లేకుంటే రూపాయిలెక్కడనుండి వచ్చును అని తర్కించుకొని చేతిలోని రూపాయిలను విసరివేసి బావిలో ఒక భావిని చూచి అందు దుమికి గంగమ్మతల్లి ఇక [illegible] మమ్మ పొట్టబెట్టునదే తల్లివి అని గుటుక్కుమన్నారు. ఇదికట్టుకథకాదు, నిజమైన అంశము.

మన వాళ్ళలో ఒక సామెతవుండెను ఒక రూపాయి! [illegible] [illegible] ఎగురుతి కానం [illegible] [illegible]

[illegible]

భూమిపన్నుల మాఫీలు

హైదరాబాదు (దక్కన్) ప్రభుత్వ ప్రకటన శాఖనుండి జిల్లావారీ ఒక ప్రకటనలో ఇట్లున్నది.— కాలవర్షాభావము వలనగానేమి రాయచూరుజిల్లాలో వ్యవసాయదారులకు అధిక నష్టము ఏర్పడినందున్నట్లు మ. ఘ. వ. నిజాంగారు ఫర్మాను ఇచ్చి భూమిపన్నును మాఫిచేయుటకును, రబ్బీ క్రిస్తులలో [illegible] ల వరకు కొన్ని ప్రాంత్రి, కొన్ని కొంత భాగము బకాయిలుండాలనుయిచ్చుటకును అనుగ్రహించినారు. ఇటువంటి, సింధనూరు, గంగావతి, లింగసూరు, దేవదుర్గ, [illegible] తాలూకాలలో యున్నవి.

* *

మహారాజా రాజా [illegible] న్యాయగారు జూను [illegible] హైదరాబాదు నగరానికి వచ్చిరి.

* *

జూను ఆదివారంలో [illegible] హైదరాబాదు నగరానికి వచ్చి [illegible] అనుభవమును తెలుసుకొని [illegible] సంభాషించినారు.

* *

పండయు [illegible] గారి [illegible] [illegible] కొనినారట.

* *

హైదరాబాదు, సికింద్రాబాదులలో [illegible]

[illegible]

హైదరాబాదు కౌన్సిల్ [illegible] [illegible] తెలియుచున్నది.

* *

ఇప్పుడు [illegible] నిజాం ప్రభుత్వపు ఆర్థిక [illegible] [illegible] [illegible] తెలియుచున్నది.

* *

హైదరాబాదు (దక్కన్) నగరపు [illegible] లో సాంఘిక [illegible] గురువారం నాటి [illegible] నిర్వహించినారు. [illegible]

[illegible]

ఆంధ్ర [illegible] హైదరాబాదు (దక్కన్) నగరమును [illegible] తెలియజేయవలెను.

[illegible]

మంత్రి

కె. [illegible]

పాలమెగాగ్రామ పద్మశాలీయుల మొర

హైదరాబాదు (దక్కన్) నగరమునకు [illegible] [illegible] కార్యకర్తలు [illegible] [illegible] కోరుచున్నారు.

రాష్ట్రంలో శత్రువు సంబంధమైన వార్తల ప్రచారకు అటంకము.

[illegible]

సంయుక్త రాష్ట్రములలో పట్టణములలో [illegible] [illegible]

రాజకీయ ఖైదీల విడుదలలు

(అ.ప్రె. మరియు యు.ప్రె.)

సూరత్, జూన్ ౯

[illegible] జిల్లాకు సంబంధించిన రాజకీయ ఖైదీలను కొన్ని నెలలను నుండి రెండు [illegible] శిక్షపడి విడుదల చేయబడి [illegible] వచ్చినది.

బెల్గాము, జూన్ ౯

బెల్గాము జైలులో నుంచబడియున్న [illegible] [illegible] విడుదల చేయబడినారు.

అహమదాబాదు, జూన్ ౧౨

[illegible] [illegible] విడుదల చేసినారు. [illegible] [illegible] గాంధిగారికి [illegible] తెలియుచున్నది.

సూరత్, ౧౨

సూరత్ జిల్లానుండి భారత దేశ [illegible] అరెస్టు చేయబడిన [illegible] జైలునుండి వదలి పెట్టబడినారు.

[illegible]

మైసూరులో డిటెనూల విడుదల

బెంగళూరు, జూను ౧౮

[illegible]

(శ్రీ [illegible])

[illegible]

బందిపోటు [illegible]

[illegible]

[అ.ప్రె.]

వైదికాంధ్ర బాలికా పాఠశాల, నల్లగొండ

ఈసంవత్సరము జ్యేష్ఠశుద్ధపాడ్యమినుండి ఈపాఠశాల పునః ప్రారంభమయినది. వార్షికపరీక్షల ఫలితము ప్రకటింపబడినది. పరీక్షలఫలితములో ఉత్తీర్ణుల లెక్క నూటికితొంబదియైదుగ తేలినది. ఈఫలితము పాఠశాల యొన్నత్యమును తెలుపుచున్నది. పాఠశాలయందు ౬ తరగతులున్నవి. మాతృభాషా పరీక్షలతో పాటు మద్రాసుహిందీ పరీక్షలు ఈ సంవత్సరము పెద్దతరగతుల బాలికలు యిచ్చిరి. పరీక్షయిచ్చిన బాలికలందరును ఉత్తీర్ణులైరి. రాబోయే ఆగస్టు నెలలోనే హిందీపరీక్షలివ్వబడును. నల్లగొండ యందుగల ఈపాఠశాలను మద్రాసువారు ప్రచారకేంద్రముగా వప్పియున్నారు. నల్లగొండజిల్లాలో చేరినవారెవరైనా హిందీపరీక్ష లివ్వగోరిన నల్లగొండ వైదికాంధ్రబాలికా పాఠశాలకు వ్రాయగలరు.

పాఠశాలకు అనుబంధముగా శ్రీ రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డిగారిచే ఆరంభింపబడిన వైదికాంధ్రబాలికా వసతిగృహమునందు గతసంవత్సరము ౧౬ మంది బాలికలుండిరి. వసతిగృహశుల్కము నెలవారికి ఏడు రూపాయిలు యుండెను. కాని తినుబండారములధరలు చాలా హెచ్చుటవలన వసతిగృహము వారు ౧౫౦ రూపాయిల అప్పుచేసినది. ఈవిషయమును వసతిగృహపాలకవర్గమువారు ఇదే జ్యేష్ఠశుద్ధములకు సమావేశమై ఆలోచించి ఈసంవత్సరము ౧౦ రూపాయిలు మాసికశుల్కము నిర్ణయించిరి. వసతిగృహమునందు సర్వవిధాల సౌకర్యములున్నవి. శ్రీయుత డి.వి. గోపాలరావుగారు ప్రతిదినము బాలికల ఆరోగ్యమును చూచుచుందురు. కావున విద్యానురాగులందరు శ్రీలోకక్షేమసంస్థయగు ఈవైదికాంధ్రబాలికా పాఠశాలకు మరియు వసతిగృహమునకు బాలికలను పంపించి శ్రీకాకు కౌన్నత్యము చేకూర్చుదురు గాక.

భద్రదేవ సిద్ధాంతి,
కార్యదర్శి.

పర్భిణి విశేషములు

పర్భిణివార్తనుగూర్చి "దక్కన్ క్రానికల్" లో వచ్చినవార్తలలో ఈక్రింది విశేషములున్నవి.

సావర్కరుగారి జన్మదినము

మేజువాచెదిన సావర్కరుగారి జన్మదినోత్సవ సందర్భమున బహిరంగసభజరుపవలెనగా అనుమతి ఇవ్వబడదని మేజువాచేటకర్యాను సభాకార్యక్రమనిర్వాహకులకు తెలియజేయుండినదట.

పోలీసుతో ఘర్షణ

శ్రీరామచంద్రరావు వందాపూర్కర్ బి.ఏ.,ఎల్.ఎల్.బి.గారును రాఘవేంద్రరావుదేశపాండ్యా, బి.యస్సి., ఎల్.ఎల్.బి.గారును ఔరంగాబాదునుండిరాగావచ్చుచు పర్భిణిలోనుండగా ఒక పోలీసుకానిస్టేబిలు సామాన్యమైన దుస్తులలో వచ్చి వారలపేరులు మున్నగువివరములను దాష్టికముగా విచారించెను. అయినప్పుడు ఎల్.ఎల్.బి. లను ఆమెనసమాచారమును చెప్పనిరాకరించగా కాని స్టేబిలు వారలను పోలీసుఠాణకు గొనిపోయెను. పిమ్మట వారిలో కొంతసంచలనము లేవగా బాల చంద్రకహోల్కర్, యం.ఏ.,ఎల్.ఎల్.బి. గారును, యస్.యస్. బోకిల్కర్ గారును వచ్చి మాట్లాడిన తర్వాత వందాపూర్కర్, దేశపాండ్యా గారలు వదలిపెట్టబడిరి.

ఎస్. భూపతిరెడ్డిగారి నిర్బంధనము

(ఓ.వి.) కరీంనగరం, అమర్దాదు ౫

నేడు సిరిసిల్ల మంతజిలాలోనుగు శ్రీ జే.పార్థసారధిరావుగారు భూపతిరెడ్డిగారిని పట్టుకవచ్చి జిల్లా పోలీసు మొహతెమీంగారి ఎదుట పెట్టిరి. మొహతెమీంగారు సర్కారుఆజ్ఞనుయుండట పెట్టి సంతకముచేయుమనిరట. శ్రీరెడ్డిగారు నేనేమి నేరము చేసితినని అడుగగా రైతులతో శిస్తు చెల్లించవద్దని చెప్పుమనట మొహతెమీంగారనిరి. రెడ్డిగారు అట్లుగాదు, అంచాలాఇవ్వవద్దని చెప్పుమనిరట, ఎట్లయినను రుజువుచేసి శిక్షించగలరనియు. ఈ ఆజ్ఞను పాలించకున్న ఆక్షేపింపగునియు చెప్పిరట. రెడ్డిగారు స్వంతపనులు, తమాశీలుతో అప్పులుతీరలు మ దారిలోనున్నవి వైరవిచేసుకొన ఆజ్ఞ ఇవ్వగలరన గా బా బెహునూమ శునుక వ్రాసి తెలుసుకొమ్మనిరి రెడ్డిగారు ఆజ్ఞప్రతిని అడుగగా వ్రాసుకొమ్మనిరి. నేడుసాయంత్రము బస్సులో కరీంనగరంనుంచి స్వగ్రామమునకు నిర్బంధనకోరకు తీసుకవెళ్ళబడు చున్నారు. సంతోషముతోనే వెళ్లుచున్నారు.

రెడ్డిగారు తాడిపల్లిగ్రామము దాటి బయటకు పోరాదనియు, తాను ఆగ్రామములో నున్నట్లు ఆగ్రామపు పోలీసు జోట్పోస్టుకుగాని, ఆ గ్రామమునకు అట్టిదిలేనిచో ఆగ్రామపు పోలీసుపటేలునకుగాని దినమునకొకసారి తెలుపుచుండవలెననియు, తనవద్దకి బంధువులైననేతప్ప ఆగ్రామంలో నివాసములేని మరెవరితోగాని చేరరాదనియు, వారలతో ఉత్తరప్రత్యుత్తరములను జరుపరాదనియు, పత్రికద్వారాగాని, కరపత్రములద్వారాగాని,మరే విధముగాని ఎట్టి అరాజకచర్యలలోగాని పాల్గొనరాదనియు, ఎట్టిసభయందుగాని పోరాదనియు, ఉపన్యసించరాదనియు- రెడ్డిగారికి షరతులువిధించబడి నట్లు తెలియుచున్నది.

నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభ.

నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభనుగూర్చి ఈ క్రిందివిషయమును గమనించవలసియున్నది.

ఈసారి చేర్పించబడిన ప్రాథమిక సభ్యుల సంఖ్య ౧౮౦౦౦, ఈసారి జరిగిన మహాసభకు ప్రతినిధులుగ సదరు ప్రాథమిక సభ్యులచే ఎన్నుకొన బడినవారల సంఖ్య ౧౫౦ చీలిపోయిన మే ళ్ళ, ౨౫ మందిమాత్రమే ఎన్నుకొనబడిరి. స్థాయి సంఘసభ్యులనుకూడ ప్రాథమికసభ్యులే ఎన్ను కొనిరి. వీరల సంఖ్య ౧౦౫, మహాసభయొక్క కార్యనిర్వాహకసంఘము స్థాయీసంఘమువారిచేనె ౩౧ మంది ఎన్నుకొనబడెను. ఇందుకై ౧౫ మంది పేర్లను ప్రతిపాదించగా వారలలో ౧౨ మంది ఎన్నుకొనబడిరి, వారలలో హైదరాబాదు నగరమునుండి కే. యస్. వైద్య, దిగంబరరావుబిందు రామచంద్రరావు నందాపూర్కర్ గారలున్నారు. పర్భిణీనుండి ఇద్దరు నాందేడునుండి, ఒకరు ఔరంగాబాదునుండి సయ్యదుహబీబోద్దీన్గారు మున్నగు వారు బీదునుండి ఒకరుగలరు. గోవిందరావు ప్రాణిఅనువారిని ఈసభలలోనుండి ప్రధానకార్యదర్శిగా అధ్యక్షులవారు ఎన్నుకొనినారు.

ఇనాం

శక్తినిచ్చి, శ్రమాలనుతో వ్యాధిలేని, సంతోషమైన, జీవితమునకు దారి.

మదన మంజరి వార్మసీ.
184 ప్రైనా బజార్, మద్రాసు

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్దిఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు నగరములోని వైద్యమహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు ఇచ్చుచుండిరి. కానియిప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి చాలా వెల గల ఔషధములు,భస్మములు ద్రావకములు,పర్పటులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

మేనేజరు:-

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

షాహార్గె ఉస్మానీ, తారుఆఫీసుయెదురుగా హైదరాబాదు-దక్కన్.

khan&sons)

స్త్రీల ఆరోగ్యము, సౌఖ్యము కొరకు ప్రపంచములో కెల్లపేరెన్నికగన్నదౌనుక.

హిజాల్

స్త్రీల ఆరోగ్యముకొరకు మంచిది. స్త్రీల బహిష్టు ఆగిపోవుట లేక బహిష్టులో క్రమములేనిపక్షమున, నిద్రకు పోవునప్పుడు దీనిని నడుముపై మర్దనచేయవలెను. స్త్రీలదీర్ఘవ్యాధులుకూడా దీనివలన నయమగును. సునాయాసమైన చికిత్స- తినుఔషధములుకొన్ని సమయములో హానికరములుగనుండును కాని,ఇదిచాలా చురుకుగా నిచేయునది మరియు నిరపాయకరమైనది.

సొకు స్థలము :—
సయ్యద్ అబ్దుల్ రజాక్ అండ్ కం.,
హైదరాబాదు (దక్కన్)
మరియు ఇతర కెమిస్టుల దగ్గర దొరకును లేక ఇంపీరియల్ పోస్టుబాక్సు నెం. ౧౫౬,
హైదరాబాదువారితో విచారించుడి.

హైదరాబాదులో

భూనామతి: మరియు రతిశర జాడ్యులకు మొక్క చికిత్సలో ప్రసిద్ధుడు నపుంసకత్వమునకు అద్భుతమైన చికిత్స, తప్పక కరమైన ఫలము కొరకు ప్రొఫెసర్ రహమత్ ఖాన్ గారు, జ్యోతిషికుడు ఎం. హెచ్. కె. గారితో సంప్రదించండి మరియు వి. కె. గ్యారంటు మూలప్రశ్నలకు ప్రత్యుత్తరము లు తెప్పించుకొనుడు. ప్రశ్నల ఫీజు రెండు రూపాయిలు మాత్రమే.

దర్శనవేళ ప॥ ౮ నుండి ౧౨ వరకు
సా॥ ౪ నుండి ౭ గం॥వరకు

పతా:—
మహబూబుకి మెహిందీ మొహల్లా,
ఇంటి నెం. ౧౯౭౮, హైదరాబాదు-ద.

Khan and sons

జి. రఘునాథ్ మల్

బ్యాంకర్

ఆబిద్ రోడు హైదరాబాదు- దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసముగ పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు:—
జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.
పత్తర్ఘట్టి హైదరాబాదు.

ఇ ఫా టో త్రో

రాజోభసంతతిని సంతోషకరమైనదిగను ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు

శిశువులయొక్క వృద్ధియైన జీర్ణకోశములను దిట్ట పరచును. మరియు వారిని అన్నివిధరాలైన శిశురోగములనుండి కాపాడును పండ్లు వచ్చునప్పుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపింపబడినది.

అన్నిచోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ పార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons హైద్రాబాదు - దక్కన్

"ఫోటోలు ఫోటోసామానులు"

మీఫిలిములు కడుగబడును, ప్రింటు జేయబడును, మరియు పెద్దసైజులోకి కూడా జేయబడును.

మేము మీకు ఫోటోలు అనేకవిధములైన పోజులలో ఒకగూపాయి లేటునుంచి మొదలుకొని తీయుదుము.
ఇచ్చటఒక్కటియే కలదు.

"హానగ్రాఫ స్టూడియో"

ఆబిదుబిల్డింగు హైదరాబాదు-ద

దయచేసి జాగ్రత్త

పేరు, మంచి పనితనమునుబట్టి అనుకరించుట కలదుగనుక.

దగ్గును పూర్తిగా నయముచేసి కొనుటకు

ట్రేడు మార్కు

జాండువారి
కాంఫో-సోడి-వాసక

1 ఆహారపు గుదోషములు ఉపశమనము కలుగజేయు మరియు గలపు త్వరలో దగ్గును నివారించును.
2 అప్పుడైన, మరియు దీర్ఘకాలమునుండి ఉన్నదగ్గునుకూడ పూర్తిగా నయముకాగలదు.
3. మరియు ఇతర దోషరహితము ... పని చేయును. ... జేయాడండి.

జాండుఫార్మస్యూ,లిమిటెడ్ బొంబాయి.
నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె. పారిఖ్ అండుకో, సికింద్రాబాదు

యమునా ... ధాతుపుష్టి హల్వా

గుణములో ... మున్నగు ... ఉదుకలను తగ్గించి ... నపుంసకత్వమును పోగొట్టి వీర్యవృద్ధిని ...

కాశ్మీర్

అన్నివిధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము, మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులకు అన్నికాలముల యందును అమోఘముగాపనిచేయును అన్నిమందుషాపులలోను దొరకును

సికింద రాబాదు, హైదరాబాదు, మందులషాపులలోకూడ దొరకును.

డిస్ట్రిబ్యూటర్సు: ఈశ్వర ఫార్మసీ,
1. బి. 127. మద్రాసు.

జనరల్ మ్యూజికల్ మార్టు

మోజంజాహి మార్కెటు ఎదుట
హైదరాబాదు - దక్కన్

సంగీతము

నేర్చుకొనుటకు వాయిద్యాల ముఖ్య అవసరము, కావున మీ యిష్టానుసారముల వాయిద్యాలు దొరుకు స్థలముజ్ఞాపకముంచండి

دی جنرل میوزیکل مارٹ
فروخت و درست جملہ آلات موسیقی
روبرو معظم جاہی مارکٹ حیدرآباد دکن

నిజాం రాష్ట్రమునకు స్వతంత్రవ్యవసాయ సంఘము

ఉస్మానియా గ్రాజుయేట్ల అసోసియేషనువారి ఏర్పాటు

హైదరాబాదు (దక్కన్)

ఉస్మానియా గ్రాజుయేట్ల అసోసియేషనువారు యొక్క ఆధికసంఖ్యాకులు స్వతంత్రమైన వ్యవసాయ సంఘమొకదానిని ఏర్పాటుచేయుటకు నియమావళిని తయారుచేయుచున్నారు. ఈవ్యవసాయ సంఘము గ్రామపునర్నిర్మాణ, వ్యవసాయాభివృద్ధి అనువాటికి సంబంధించిన సమస్యలగురించి శ్రద్ధ వహించగలదు. సంఘము హైదరాబాదు పరిశ్రమల సంఘముతోచేరి లోటుపనుల కొన్ని ప్రదర్శనములను జరుపుటకుకూడ ప్రోత్సహించగలదు.

ఇటీవల మహబూబునగరు జిల్లాకార్యదర్శియైన లోకప్రతినిధి పరిశ్రమల ప్రదర్శనమును ఒకొక్కటిగా ఒక్కొక్క జిల్లాకేంద్రపట్టణములో జరిపినచో ఆయాజిల్లాలోని పరిశ్రమలకు ప్రోత్సాహము కలుగునని సూచించగా, అన్వర్ కామాల్ఖాగారు ఆసూచనను ప్రభుత్వమువారికి తెలుపుటకు అంగీకరించుచు స్వయముగా తమకు అనుకూలమున్నట్లు తెల్పిరి.

...

సికింద్రాబాదు పోలీసులు సికింద్రాబాదులో అనేక మాసములనుండి, సైకిల్ దుకాణాలవారి అమ్ముటకు దొంగిలించబడిన సైకిళ్ళ విడిభాగములను పట్టుకొనినారు. అవి యెప్పుడు బంగళాలవద్ద దొంగిలించిన సంతోషమైనను ఏభాగము ఎవరివరిదోకను గొనుటకు వీలులేక అవస్థగాను న్నదట. [వక్కన్ క్రానికల్]

...

బొంబాయి పోలీసుల ఫిర్యాదుపై సికింద్రాబాదు పోలీసువారు సికింద్రాబాదు సర్కారు కెమిస్టు ఉద్యోగియగు డి.సి. పెరీరా అనువారిని సికింద్రాబాదునుండి బొంబాయిలో మద్యపానము నిషేధించబడియుండిన ప్రదేశములోనికి మద్యమును సైక్లోపాల్సులుగా, ఆసామానులలో ఏమి ఉండెనదియు చెప్పకుండ పంపించెనను నేరమునకై అరెస్టుచేసినారు, నయామనుపై వదలినారు.

...

నిజాంరాష్ట్రమరాఠీ సాహిత్యమహాసభయొక్క ప్రధాన కార్యదర్శియగు వి. ఎ. రానోలెగారు మహాసభను నాందేడులో జరుపుకొనుటకై అనుమతిని గురించి నిజాంప్రభుత్వపు హోంసెక్రటరీ గారితో కలిసి మాట్లాడుటకై హైదరాబాదు నగరానికి వచ్చినారు.

...

యలెక్ట్రికు మైదానులు, మోటారులను, ఇతరములైన యలెక్ట్రికుసామానులను దొంగలు దొంగిలించుకొనిపోవుచున్నారని యలెక్ట్రికు డిపార్టుమెంటు యొక్క డైరక్టరుగారు పోలీసులకు ఫిర్యాదు చేసినారు. హైదరాబాదునగర పోలీసువారు దొంగలను పట్టుటకై ప్రయత్నించుచున్నారు.

...

ఇప్పుడు హైదరాబాదు సెంట్రల్ జెయిలులో నిర్బంధించబడియున్న స్వా. డి. జోషిగారిచే ప్రతి దినా గంటలు పనిచేయించుచున్నారనియు, ఇదివరకు లేని నిర్బంధముగ జెయిలుదుస్తులను తొడిగించుచున్నారనియు విశ్రాంతికి అవకాశమివ్వుటలేదనియు, జపము చేసికొననివ్వుటలేదనియు హైదరాబాదు సంస్థాన హిందూప్రజామండలి కేంద్ర సమితి కార్యదర్శియగు వి. రామచంద్రరావుగారు జెయిళ్ళ డైరక్టరు జనరల్ గారికి ఒక లేఖ వ్రాసి ఆంశములలో ఆకష్టములను విచారించవలసినదని కోరినట్లు తెలియుచున్నది.

...

హైదరాబాదు ఆహారపు యిబ్బందుల నివారణ సమితి గత సోమవారమునాడు రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై నగరములో మూడు లక్షల మంది ప్రజలు ఆహారము అందించుటకు ౫౦ చౌకదుకాణాలను పెట్టవలెనని నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈపథకమునకు ౩౦౦౦౦ ఇళ్ళకు యుద్ధకాలానికి నెలకు ౧౦ మూ ౫౦ వేల రూపాయలు ఖర్చుకాగలదు. ఆనష్టమునకు ప్రభుత్వము భరించవలసియుండును.

...

హైకోర్టు న్యాయమూర్తి పరమాచారిగారు జూను ౧౭వ తేదీ రాత్రి మద్రాసునకు వెళ్ళిపోయినారు.

...

ఖాకిన్లు ధరించుటను ఉద్యోగులనుగాని చేయరాదని యిప్పుడు, బాహాటముగా ఖాకీయిను ధరించి తిరుగుచుండవలెనని మహమ్మదాలీ ఖానుగారు ప్రకటించినట్లు తెలిసినది.

మున్నూరుకాపు నవయువక మండలి

మండలి యొక్క కార్యకారిణీసంఘసమావేశము ఇదివరలో జరిగి నాకు తెలిసి ఒక సంవత్సరము అగుచున్నది, ఇంతవరకు మళ్ళీ సమావేశము అయినట్లు నాకు తెలియుటలేదు. ఈ సమావేశములు నెలకొకసారి జరుగవలసియుండును. క్రొత్తఎన్నికలు జరుపుటకు ప్రయత్నము కానవచ్చుటలేదు. మున్నూరుకాపు బీదపిల్లలకు విద్యార్థి వేతనములు ఇదివరకు ఎంతయిచ్చినదో నివేదిక తెలియజేయబడలేదు. ఇప్పుడు మళ్ళీ క్రొత్త సంవత్సరమునకు విద్యార్థివేతనములను యివ్వవలసియున్నది. వినయముతో ఏమి ప్రయత్నము చేయుచున్నారో తెలియదు. మండలికార్యదర్శిగారు క్రొత్తఎన్నికలను ఎప్పుడు ఏర్పాటు చేయుచున్నారో, క్రొత్తసంవత్సరమునకు విద్యార్థివేతనములకు ఎట్టి ఏర్పాటు చేయుచున్నారో శీఘ్రముగ తెలియజేయుదురు గాక!

ఇట్లు
మండలి సంఘసభ్యుడు.

...

గతబుధవారము ౧౬వ తేదీనాటి ఒక ప్రకటనలో ఇట్లున్నది:—

ఉస్మానియావిద్యాపీఠపు ౧౯౪౩వ సంవత్సరపు పరీక్షా ఫలితాలకు సంబంధించి ఒక స్థానిక పత్రిక, అలో తెలిపినట్లుగా తెల్పినారు. ఇంటర్మీడియట్ సైన్సుశాఖలో నూటికి ౫౦ గురు తప్పినారనియు, గతనూటికి ౫౬ మంది తప్పినారనియు, మరియు ఇంటర్మీడియట్ కళాశాఖలో నూటికి ౬౦గురు తప్పినారనియు, నూటికి ౬౨ గురు ఉత్తీర్ణులైనారనియు, బి.ఎస్‌సి.లో నూటికి ౭౦ మంది తప్పినారనియు, మరియు బి.ఏ.లో నూటికి ౫౦ మంది తప్పినారనియు తెల్పినారు. కాని ప్రతిశతి ఉత్తీర్ణులఅనుపాతపు నిజమైనలెక్కలు ఈక్రింద తెల్పబడుచున్నవి.

ఇంటర్మీడియట్ కళాశాఖలో		౭౭—౩౩
”	” క్లాసు	౧౬—౩.౨
”	” సైన్సుశాఖ	౫౩—౭౭
ఇంటర్మీడియట్ సైన్సుశాఖ	క్లాసు	౬౫.౩.౨
బి.ఏ. కళాశాఖలో		౫౩—౪౪
”	” క్లాసు	౦౪—౬౦
బి.ఎస్‌సి.లో		౩౧—౪౩
”	క్లాసు	౮౭—౩౭

...

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘముయొక్క సభ్యులు సవరుసంఘసభ్యులకు వడ్డీలేకుండ అప్పు లనిచ్చుటకై ఒక సహకారసంఘము ఏర్పాటు చేయ యత్నించుచున్నారు.

...

హైదరాబాదు నగరమందు బాగేఆమ్మాలో ఉస్మానియా గ్రాజుయేట్ల సంఘము ఆర్థికసమితిచే ఏర్పాటుచేయబడిన మామిడిపండ్ల ప్రదర్శనము జూన్ ౧౧వ తేదీన ముగిసినది. ముఖ్య. నిజాం ప్రభువుగారి తోటలనుండి మామిడిపండ్లు ప్రదర్శనమునకై పంపించబడినవి. శ్రీ ప్రభువుగారి సొంతతోటలనుండి వచ్చిన ౨౦ రకముల పండు చాలశ్రేష్ఠమైనవని ప్రదర్శితవస్తు గుణనిర్ణేతలు చెప్పిరి. నవాబ్ సాలార్ జంగ్ బహాదర్ గారి తోటలనుండి సాలారుస్ సాహుబ్ అనురకపుపండు కూడ శ్రేష్ఠమైన రకమని నిర్ణయించబడినది. ఆనేక ప్రసంగరు ప్రతిపేట మైసూరుగారికి సంపించు చున్నారు. ౩౦ మందికి మొదటి బహుమానాలు ౫౫ మందికి ౨వ బహుమానములును ఇవ్వబడినవి, బహుమానములలో నగదు, వెండి కప్పు లుకూడ ఉండెను. శ్రీప్రభువారి సొంతతోటల మహాలతిగారు బహుమతులలో ఎక్కువ భాగము పొందిరి. ప్రధానమంత్రి ఛత్తారీనవాబు గారు బహుమతులు పంచియిచ్చి ఉపన్యాసము భరించిరి. ప్రదర్శన సమితియొక్క అధ్యక్షులగు మహమ్మదాలి గారు తోటలయజమానులు సంఘముతో మామిడిపండ్ల ఉత్పత్తిని ప్రోత్సహించవలసినట్లును, శ్రేష్ఠజాతి మామిడిపండ్లను పెంచుటకు అవసరమైన సహాయము నియ్యవలెనన్నట్లును నిజాంరాష్ట్రములో శ్రేష్ఠజాతి మామిడిపండ్ల ఉత్పత్తిని ప్రోత్సహించుటకై ఒక సాంకేతిక శాస్త్రజ్ఞుని నియమింపవలెనన్నట్లును తెలిపిరి.

...

హైదరాబాదు సర్వసేవా సంఘ ప్రధానకార్యదర్శి అను కామయ్య అనువారు జూన్ ౯వ తేదీన మాహనుభావ దేశాయిగారి అధ్యక్షతన సమావేశమై ఇతరరాష్ట్రములలో జరిగిన సభలు నిజాం రాష్ట్రములో కూడ జరుపవలెనని ఆ సంఘమునకు సంబంధించిన అధికారులను ప్రార్థించుచు తీర్మానించిరి.

...

హైదరాబాదు విద్యాశాఖకు సంబంధించి వినయముతో నియమింపబడిన వారు.

...

హైదరాబాదు(దక్కన్) నగరమునకు దక్షిణ భాగమునందు సభ జూన్ ౧౯వ తేదీన జరుగగలదు. అప్పుడు క్రొత్తకార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడగలదు.

శ్రీ మైసూరుగురుకుల శిక్షణ సంఘపు ౧౯వ వార్షికోత్సవము

సేవాసదనసంస్థానములోని శ్రీమైసూరుగురుకులశిక్షణ సంఘపు ౧౯వ వార్షికోత్సవము ౧౭,౧౮,౧౯ తేదీలలో జరుగనున్నది. ఈ ఉత్సవ కార్యక్రమములో సంఘ సమ్మేళనము, వ్యాయామ ప్రదర్శనము, గురుకులపరిశ్రమలవల్ల తయారైనవస్తువుల ప్రదర్శనము, అఖిలభారతదేశపు వార్తాపత్రికల ప్రదర్శనము, సాహిత్యసమ్మేళనము అనునవి గలవు.

...

గణేశమల్ అను వ్యక్తునికి సికింద్రాబాదుజిల్లా మేజిస్ట్రేటు అగు కెప్టెన్ జె. ఆర్. కాటన్ గారు జూన్ ౧౭వ తేదీన భారతదేశపు సైనిక శాసనము క్రింద రూ. ౩౦౦ల జుర్మానాను విధించిరి. దానిని చెల్లించనిచో ౩ నెలల కఠినశిక్షననుభవించవలెనని గణేశమల్ అనువ్యక్తునికి శిక్ష విధింపబడినది. నూతనమైన అభియోగపు సమాచారమిట్లున్నది. పోయిన ఏప్రిల్ ౧౪వ తేదీన నాంపల్లి స్టేషనులో పోలీసులు "డి.డి." అనుగుర్తులుగలిగిన టిన్నుడబ్బాలను పెట్టియుంచిన చెక్క పెట్టెలనుచూచి పట్టుకొనిరి. ఆ 'డి. డి.' అనుగుర్తులవల్ల ఆవస్తువులు సైనికశాఖవారివని తెలియుచుండుటవల్ల పోలీసులు విచారణచేసి గణేశమల్ అనువాని దుకాణమును సోదాచేయుట జరిగినది. సోదావల్ల అనేకగుర్తులు గల ౨ ఖాళీవి, ౧౩ సరకుతోనిండినట్టివి అగు టిను రేకులడబ్బాలు పట్టుబడినవి. అందుపై సైనికశాఖ సంబంధించిన సొత్తును దగ్గరనుంచుకొనియుండెనను నేరమునకై ఆవర్తకునిపై భారతదేశరక్షణ నియమాలక్రింద అభియోగము నడిపించబడినది.

...

జాతీయవారి సందర్భములో రాజద్రోహపూరితమగు ఉపన్యాసమునిచ్చినాడను ఫిర్యాదు హైదరాబాదువాసియగు కామ్రేడు మఖ్దూం మొహియుద్దీన్ అనువారిపై పెట్టబడి, హైదరాబాదు (దక్కన్) నగరపు ప్రధాన మేజస్ట్రేటుగారివద్ద విచారణకు పంపబడినది.

...

తీరుసెలవు క్రొత్తసూచనలుగల కార్యక్రమమును హైదరాబాదు పురపాలకసంఘము జనరల్ మీటింగులో పెట్టవలసియుండెను. ఆజనరల్ మీటింగు జరుగజాలనప్పుడు ఆకార్యక్రమపు చర్చను చేయవచ్చునాయని యోచించుచు సాయంకాలము హైదరాబాదు పురపాలకసంఘసమావేశమునందు చర్చజరిగినది. అధ్యక్షులవారు సదరు కార్యక్రమమునుగురించి చర్చించవచ్చునని నిర్ణయించిరి. రాబోవు పురపాలకసంఘపు ఎన్నికలను గురించి చర్చజరుగుచుండగానే సభ చాలించబడినది.

క్రొత్త రాజ్యాంగసంస్కరణములను అనుసరించి హైదరాబాదు పురపాలకసంఘమునకై క్రొత్త వ్యవస్థాశాసనమును నవాబ్ మెహిదీనవాజుజంగుగారు చిత్తుగా తయారుచేసియున్నారు. దానిని ఈ సంవత్సరాంతములోగా శాసనసభలో శాసనరూపముగ ప్రవేశపెట్టవచ్చునని తెలియుచున్నది.

...

భూగర్భ పరిశోధనశాఖకుచెందిన యస్. కె. ముఖర్జీ, సి.వి. రావు, డాక్టర్ పి. మహాదేవన్ గారలు ౬ నెలలు వరంగల్లు,నల్గొండజిల్లాలలో సంచారములుచేసి కొన్నివందలచదరపుమైళ్ళ కొండ ప్రదేశములను అడవిప్రదేశములను పరిశోధించి అక్కడి భూగర్భములో దొరకగలపదార్థములను గురించి చాలముఖ్యమైనసంగతులను తెలిసికొని హైదరాబాదు నగరమునకు చేరుకొనినారు. పురాతత్వములను తెలియచేయు ప్రాచీన శిలలను కొన్నిటినికూడ వారలు చూచివచ్చినారు.

నిజాంరాష్ట్ర ద్వితీయవైశ్యమహాసభ రాబోవు ఆగష్టునెలలో మహబూబునగరు జిల్లాలోని జడ్చర్లలో జరుపుటకు కె. బాలస్వామిగుప్త, కె. చంద్రశేఖరగుప్తగారలు కార్యదర్శులుగగల ఒక ఆహ్వానసంఘము ఏర్పాటుచేయబడినది.

...

సికింద్రాబాదు కంటోన్మెంటులో స్థాపించబడిన "శ్రీదయానంద ధర్మవైద్యశాల" యందు మే ౧౯౪౩వ మాసమున చికిత్స గాంచినవారి సంఖ్య ౩౦౨౩ అందు ౧౬౪౪ రు పురుషులు ౧౦౦౨ స్త్రీలు, మరియు ౧౭౭ శిశువులు.

నిజాంరాష్ట్రములో అదనపు లాభాల పన్ను

శాసనసభలో శాసనమును ప్రవేశపెట్టెదరు.

మ.ఘ.వ. నిజాం ప్రభుత్వమువారి ప్రకటనశాఖ నుండి వెలువడిన ఒక ప్రకటనలో మ.ఘ.వ. నిజాం ప్రభుత్వమువారు నిజాంరాష్ట్రమందు అదనపు లాభముల పన్నును వసూలుచేయుటకు తలపెట్టినట్లు తెలుపబడినది,

ఈపన్నును వసూలుచేయదలచుటకు కారణము మొదట నాలుగుపేరాలలో వివరించబడినది. ఇపుడు యుద్ధమువల్ల ధరలు హెచ్చుటచే సాధారణముగా దరిద్రులగానుండు అధికసంఖ్యాక ప్రజాస్థితి హీనమైనది. అన్నవస్త్రములు చాలినంత సంపాదించుకొనజాలని స్థితిలో వారలు పడినారు. సర్కారు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, చేపనులు చేసికొనువారలు మున్నగువారల ఆదాయములు క్రొత్తధరల వృద్ధికి తగినట్లు హెచ్చలేదు. అందువల్ల వారలస్థితికూడ చాల హీనమైనది. వీరలును అన్నవస్త్రములను చాలినంత సంపాదించుకొనజాలని స్థితిలో పడినారు. కాని ఈధరలు హెచ్చుటవల్ల వ్యాపారస్థులు చాలగొప్ప లాభములను పొందుచున్నారు. దేశము బయటినుండివచ్చే సరకుల దిగుమతులు పోయినా లేకపోయినా సైనికశాఖ సరకులధరలు చాలహెచ్చినవి. వ్యాపారస్థులు లాభముపొందుటకు చాలఅనుకూల పరిస్థితులేర్పడినవి. ఈపరిస్థితులవల్ల లాభములను పొందుటకు వ్యాపారస్థులు తెలివిగా జాగ్రత్త పడుచున్నారు. బీదప్రజలు చౌకధరలకు ధాన్యముకు అమ్మకొనకపోయినచో కొనుటకు పెట్టెదవలసినదని ఘోషపెట్టుచున్నారు. ఇట్టిప్రజలకు సహాయముచేయవలెనని ప్రభుత్వమువారి సాధారణాభిప్రాయము. కొన్ని ప్రసిద్ధపత్రికలును, ప్రజాహితసంస్థలును ఇపుడు యుద్ధమువల్ల లాభము పొందుచున్నవారలు ప్రభుత్వమునకు తగులుభారములో కొంతభాగమును భరించవలసినదని సూచించినవి. బ్రిటిష్ ఇండియాలో కూడ అదనపు లాభాలపన్నును హైదరాబాదులోకూడ వసూలుచేసి దానిని బీదజనుల బాధల నివారణకై ఉపయోగించవలెనని సూచించినవి.

అందువల్ల ప్రభుత్వమువారు మ.ఘ.వ. నిజాం ప్రభువుగారి ఆమోదముతో ఈరాష్ట్రమందు అదనపు లాభాలపన్నును వసూలుచేయదలపెట్టినారు. ఇందుకై చిత్తుశాసనములను చేసి శాసనసభలో ప్రవేశపెట్టగలరు. ఆచిత్తుశాసనపు ప్రజలందరికిని తెలియుటకై అసాధారణ గజెటులో ప్రకటించబడును. ఈచిత్తుశాసనముయొక్క అభిప్రాయమును వ్యాపారమునకు సాధారణముగవచ్చుచుండిన లాభములపైగాక అలాభమునకు చెందిన యుద్ధకారణమువల్ల హెచ్చినధరలచే వచ్చిన అదనపు లాభములపై వసూలుచేయబడును. జాగీరుదారులకు ఇతరభూస్వాములకు సేద్యపు భూములవల్లవచ్చే ఆదాయము వకీలు, డాక్టర్, హకీమున్నగువారల ఆదాయము ప్రభుత్వోద్యోగులయొక్కయు, ఇతరోద్యోగులయొక్కయు జీతములు ఈపన్నుకు గురికావు. ఇండ్లవల్లగాని పెట్టుబడులవల్లగాని వచ్చే ఆదాయముపైకూడ ఈపన్ను వేయబడదు.

ఈపన్ను వ్యాపారములకు మాత్రమే వర్తించును. వాటిలో సంవత్సరానికి రూ ౨౦౦౦౦ లకంటె తక్కువయగు ఆదాయములపై ఈపన్ను వేయబడదు. యుద్ధానికిముందు సాధారణలాభము రూ ౨౦౦౦౦లు ఎక్కువగానున్నచో దానికిపైనకొంత పరిమితిని లాభములపై పన్ను వసూలుచేయక ఆహద్దునుదాటి ఎక్కువగా వచ్చినలాభముపైననే పన్ను వసూలు చేయబడును. ఈవిధముగా యుద్ధానికిముందు వచ్చుచుండిన లాభాలలో ఒక నిర్ణీతమైన హద్దునుమించిన అదనపు లాభాలమీదనే ఈపన్నును కట్టవలసియుండును. పన్ను చెల్లించవలసినవారు ౧౯౩౬, ౧౯౩౭, ౧౯౩౮ సంవత్సరములలో తనకు అన్నిటికంటె ఎక్కువలాభము వచ్చిన ఒకకాలమును కోరుకొనవచ్చును. క్రొత్తగా ప్రారంభమైన వ్యాపారములలో కనిష్ఠముగ అదనపు పన్ను విధింపగూడదని సూచన ఆవ్యాపారముల పైన పెట్టుబడినిగాక కంపెనీలవైనచో నూటికి ౧౦ వంతునను, ఇతరములవైనచో నూటికి ౧౨ వంతునను అగుమొత్తమును తీసివేయుటచే నిర్ణయించబడును. ఈపన్ను శాసనము అమలులోనుండు కాలమునందంతటను అదనపు లాభము మొత్తముపై వసూలు చేయబడును. ఏసంవత్సరముగాని లాభమును యుద్ధానికిముందుండే సాధారణపు లాభాలకంటె తగ్గినచో ఆలోటు తక్కినకాలములలో ఎక్కువగావచ్చిన మొత్తముచే భర్తీచేయబడును. అదనపు లాభాలలో కలిసిన సంవత్సరపు పన్నుకై తీసికొనబడును. కలిసిన ౧౦ డిపాజిట్టుగా తీసికొనబడును. ఈడిపాజిట్టు నేటి యుద్ధము ముగిసినతర్వాత ౩ ఏండ్లలో యెప్పుడుగాని సంవత్సరము ౧కి నూటికి ౨ వంతున సాధారణమైన వడ్డీతోటి వాపసు చేయబడును. ఈ డిపాజిట్టు పద్ధతి ఈశాసనప్రణాళికలో ప్రత్యేకమైన విశేషము, దీనిద్వారా నిశ్చయముగ డబ్బును మిగిలింపజేసి యుద్ధానంతరము పరిశ్రమలయొక్కయు, వాణిజ్యములయొక్కయు అభివృద్ధికై వినియోగించజేయుటయైయున్నది.

ఇపుడనుకొనిన శాసనము హైదరాబాదులో ప్రత్యేకముగాయున్న అవసరములకు తగినట్లు ప్రత్యేకముగ చేయబడును. బ్రిటిష్ ఇండియాలోవలె గాక ఈ హైదరాబాదులో ఆదాయపుపన్నును వసూలు చేయుటలేదు. ఇక్కడ తక్కిన శాసనములలో ఆదాయపు పన్నును వసూలుచేయకుండ అదనపు లాభాల పన్నును వసూలుచేయుటకు ఏర్పాటు చేయబడినది. రూ ౧౦ లక్షల ఆదాయము, రూ ౧౦ వేల సాధారణ లాభముగల ఒక కంపెనీ ఆదాయపుపన్ను, అదనపు లాభాలపన్ను, డిపాజిట్టుకలిసి మొత్తము రూ. ౩౧౨౫౦లను బ్రిటిష్ ఇండియాలో చెల్లించవలసియుండును. హైదరాబాదులోనైనచో ఆకంపెనీ అదనపులాభాలపన్ను, డిపాజిట్టుకలిసి మొత్తము రూ ౩౬౦౦౦లను చెల్లించవలసియుండును. రెండుచోట్లను వాపసుచేయదగిన డిపాజిట్లను లెక్కించనిచో పన్నుకొరకై కంపెనీ హైదరాబాదులో రూ ౨౭ వేలను చెల్లించవలసియుండును. బ్రిటిష్ ఇండియాలో రూ ౨౫౦౦౦లను చెల్లించవలసియుండును. ఇట్లు రేట్లు బ్రిటిష్ ఇండియాలోకంటె హైదరాబాదులో నందే వారికి అనుకూలముగానే యున్నవి. హైదరాబాదులో స్థాపితములైన క్రొత్తపరిశ్రమలకు తగినట్లు యున్నవి. క్రొత్తపరిశ్రమలు అభివృద్ధి చెందుటకు అవకాశముండవలెనని ప్రభుత్వమువారు శ్రద్ధతో చేయుచున్నారు. అయితే అట్టిసంస్థలకు వచ్చిన లాభములలో ఎక్కువభాగము యుద్ధపరిస్థితుల వల్లవచ్చినది కాబట్టి అందులో కొంతభాగమును యుద్ధమువల్లబాధపడుచున్న బీదజనులకు సౌకర్యములనుచేయుటకై ప్రభుత్వమువారు వినియోగించుకొనుట న్యాయమేయని ప్రభుత్వమువారి అభిప్రాయము.

సుమారు లెక్కవేయగా సంవత్సరమునకు రూ ౫౦లక్షలు ఈపన్నువల్ల వసూలుచేయగలమని ప్రభుత్వమువారికి సూచించినది. ఇట్లువసూలు కాగలపన్నును ప్రధానముగ బీదప్రజలయొక్కయు తక్కువ జీతాలప్రభుత్వోద్యోగులయొక్కయు బాధలను ఇతరావసరములను తొలగించుటకై వినియోగించును.

ఈశాసనమును అమలుచేయుటకై ఒక ప్రత్యేకమైనశాఖ ఏర్పాటుచేయబడును. పన్నుకట్టవలసిన వారుపంపించెడి ఆదాయపులెక్కలను అదనపు లాభాలపన్ను అధికారిపరిశీలించిపన్నును నిర్ణయించును. వారుపంపించిన లెక్కసరిగాదని అతనికి కనిపించినచో, ఆతడు ఆలెక్కలు సరిగాలేవని ఆధారములను చూపుటకు పన్ను చెల్లించవలసినవానికి అవకాశము యొసగును. ఆ యధికారి తేల్చినపన్నుపై డిప్యూటీకమిషనరుకు మురాఫా చేసికొనవచ్చును. ఆమురాఫాలో తీర్పునిచ్చినచో, పన్ను చెల్లించవలసినవాడు కమిషనరుకు మురాఫా చేసికొనవచ్చును. విధించినపన్నును గురించిగాని, దానిపైవచ్చెడి మురాఫాను గురించిగాని పునర్విమర్శ చేయుటకు కమిషనరుకు అధికారముండును. మరియుమీదనను మురాఫాసంబంధమైన అప్పీలులో ఉదయించెడి శాసనముయొక్క తీర్పుకొరకై హైకోర్టుకు పంపించవలసినదని కమిషనరును పన్ను చెల్లించవలసిన వాడుకోరవచ్చును. ఆప్రశ్నను విచారించుటకు హైకోర్టువారికి ఆ శాసనముపై అభిప్రాయమునిచ్చి తీర్పు చేయవలసినదని ప్రార్థించవచ్చును. హైకోర్టును డి జుడిషియల్ కమిటీకి మురాఫా చేసికొనవచ్చును.

పన్ను చెల్లించువానికి సంబంధించిన విషయములన్నియు రహస్యముగనుంచబడును. ఆట్టివిషయములను అందరికి తెలియునట్లు ప్రకటించరాదు. యుటకై, పన్ను చెల్లించవలసినవారి యొక్క వివాదాలలోగాని, తెలిపెదెల్లలోగాని, చూపించేపత్రములలోగాని ఉదహరించినవి అన్నియు రహస్యముగా భావించబడును. ఈనిబంధనను మీరినవారికి హైదరాబాదు సాక్ష్యపు శాసనములో విధించినట్లు శిక్షవిధించబడును. పన్నువేయుటగాని చూపించవలసినదని మీప్రభుత్వాధికారిగాని అడుగుటకు హక్కుకలిగినట్లు ఈశాసనము ప్రకటించుచున్నది. ఈవిషయములలో ప్రభుత్వాధికారిగాని శాసనమునకు వ్యతిరేకముగ చేసినచో, ఆతడు శిక్షార్హుడగును.

రాష్ట్రాలలో క్రొత్తమంత్రివర్గాల ఏర్పాటు యత్నాలు

ఈసమస్యయొక్క అంతరార్థమేమి?

ఇపుడు బ్రిటిషుయిండియాలోని రాష్ట్రాలలో క్రొత్తమంత్రివర్గాల ఏర్పాటుకై గవర్నరులు యత్నించుచున్నారు. బెంగాలురాష్ట్రములో ఫజులుల్ హక్ గారిచే రాజీనామానిప్పించి ముస్లిం లీగువారిచే మంత్రివర్గము చేయించిరి. తర్వాత సింధు రాష్ట్రములో ముస్లింలీగు ప్రధానాత్రింక మంత్రివర్గము నేర్పాటు చేయించిరి. అస్సాములోను సరిహద్దురాష్ట్రములోను ఇట్లేముస్లింలీగు ప్రధానత్రింక మంత్రివర్గము నేర్పాటుచేయించిరి. ఇపుడు మిగ్గరాష్ట్రములలోను, సంయుక్తరాష్ట్రములోనుకూడ ఇట్టి ముస్లింలీగు ప్రధానాత్రింక మంత్రివర్గముల నేర్పాటుచేయుటకు యత్నములుజరుగుచున్నవి. మదరాసు రాష్ట్రములోను ఇట్టిప్రయత్నాలు జరుగుచున్నవి. ఆయారాష్ట్రాల గవర్నరులు (మదరాసులోసంగతి తెలియదు) ఈమంత్రివర్గ నిర్మాణమును ప్రోత్సహించుచున్నారు.

ఈయత్నములనుగూర్చి ఢిల్లీలో రాజకీయపరిశీలకులు యుద్ధమునుగియువరకును, ముగిసిన తర్వాత కొంతకాలమువరకును ఇపుడుజైలులోనుండు కాంగ్రెసు నాయకులను, శాసనసభలసభ్యులనువదలిపెట్టుటకు ప్రభుత్వమువారికి ఇష్టములేనట్లు కనిపించుచున్నదని వ్యాఖ్యానము చేయుచున్నారు. ఎందుకనగా, ఇపుడు ఆకాంగ్రెసుసభ్యులు రాష్ట్రీయశాసనసభలలో ఎక్కువగా ఉండియున్నారు. వారలు శాసనసభలలో లేరనుకారణముచే క్రొత్త మంత్రివర్గముల నేర్పాటుచేసేవిధానమునకు ఒడిగట్టినవారికి ఆజైళ్ళలోనుండి ఆశాసనసభాసభ్యులను వదలి క్రొత్తమంత్రివర్గాలవారికి చిక్కులకలిగించేటట్టి ఉద్దేశముండునని ఎట్లుఅనుకొనగలము? ఇదిఢిల్లీలోని రాజకీయవ్యాఖ్యాతలు ఊహయని 'ఫ్రీప్రెస్ జర్నల్'కు వారిఢిల్లీవిలేఖరి క్రొత్తఢిల్లీనుండి జూను ౨వతేదీన తెలిపినారు.

అల్లాబక్సుగారి హంతకులు

హుబ్లీలట

కరాచి, జూను ౫

అల్లాబక్సుగారి హత్యనుగురించి పోలీసులు విచారణచేయగా హంతకులు హుబ్లీలని తేలినట్లు తెలియుచున్నది. ప్రత్యేకపోలీసుల విచారణ చేయుచున్నారు.

(ఆ-ప్రె.)

ఫిలిప్సుగారి నివేదిక

ఇదేసందర్భములో విలియంఫిలిప్సుగారు ఇండియానుండిపోయి రూజ్వెల్టుగారికి తెలిసినసంగతి ఇండియాలోనిపరిస్థితి అధికారులకులొంగియున్నదని ఈ జపానులో యుద్ధమునుసాగించుటకు ఇక దేశపరిస్థితిలోనిఒల్లరులు ఏతమాత్రము ఆటంకములు కలిగించరు, కాంగ్రెసులీగులతోబాటును ఒక సారిజాతి మూలాధికారులు అంగీకరించిన తర్వాత, ఇకముందు ఎట్టిపరిస్థితికలిగినను దానిని ఇండియాలోఅధికారులు సునాయాసముగాసహించుకొనుటకు సమర్థులని తెలుపుచున్నదనియు చెప్పెనని సమాచారములు నెరిసినారని అనుచున్నారు.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-00-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక 0-1-0
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No13|

Published on every Monday and Thursday Hyderabad Dn

21-6-1943

భారతదేశపు క్రొత్త వైస్రాయి

లిన్లిత్‌గో గారి తర్వాత భారత దేశపు క్రొత్త వైస్రాయిగ జనరల్ వావెల్ గారిని పని చేయనియోగించినట్లు ప్రభుత్వ ప్రకటన వెలువడినది.

గడ్డి, ఆకులు తినుట ప్రారంభమైనది

కాలికట్టు (ఒప్పా ద్వారా)

మలబారుజిల్లాలోని కలికట్టులోను, ఇతర తాలూకాలలోను ఓమ్యాను కరువు చాలా విపరీతమైనది. ఎర్నాడు తాలూకాలో కొందరు ఆకలి భరించలేక గడ్డి, ఆకులు తినుట ప్రారంభించినారు. మలబారు కలెక్టరు టి. ఏ. నక్కీన్ గారు కాలికట్టు పట్టణపు అధికారులను సూళ్లలోని వారిని ప్రాధ్యమైనంత త్వరలో అమ్మివేయ వలసినదనినారు.

బోసుగారి సమాచారానికై సర్దుల్ సింగును బాధించిరట

లాహోరు ట్రిబ్యూనులో మొ॥

లాహోరు హైకోర్టులో ఒక పిటిషను దాఖలు చేసిన న్యాయవాదులు ఫ్లాకన్ మహమ్మద్ మునీర్ గారల సన్నిధిలో ఫార్వర్డు బ్లాకు అధ్యక్షుడగు సర్దార్ సర్దుల్ సింగ్ కవిషేర్ గారి పిటిషనులోని కొన్ని భాగములను బాహిరంగము గనిపించారు. సర్దుల్ సింగ్ గారిని గడచిన మార్చిలో అరెస్టు చేసి నతర్వాత లాహోరు కోర్టులో నుండి ఖైదీలు వారిని సుభాస్ బోసు గారి కార్యక్రమమును గురించి తెలియజేయ వలసినదని అడిగిరట. సర్దుల్ సింగ్ గారు తనభార్య జబ్బుపడ్డ ఒక సంవత్సరము నుండి రాజకీయములలో లేనందువల్ల వానిని గురించి పోలీసులు ఏమియు చెప్పజాలేదనిరి. కాని బోసు గారి కార్యక్రమమును చెప్పవలసినదని అడిగిరి. సర్దుల్ సింగు గారు తనకు బోసు గారి కార్యక్రమము తెలియదని చెప్పిరి కాని పోలీసులు తృప్తి చెంపలేదట. పోలీసులు చేసిన భాధపెట్టిన సర్దుల్ సింగ్ గారు ముఖ్యమైన మాటలను వారి నక్కల చెవి వినిపించి, ఈ విషయమై సర్దుల్ సింగ్ గారిని కోర్టుకు పిలిపించి అడిగి కనుగొన వలసిన దని కోరినది. న్యాయవాదులు శిక్షించక చెప్పలేదు.

ఆర్డినెన్సు క్రింద స్త్రీ బలాత్కారాపహరణా భియోగ విచారణ

'హిందూస్థాన్ టైమ్సు' పత్రిలో బారిష్టరు నుండి వచ్చిన ఒక వార్తలో బారిక్లీ జిల్లా జడ్జిగారి సమక్షానికి వచ్చిన ఒక అభియోగము యొక్క విచారణ సంగతి యున్నది. మనుష్యులిద్దరు ఒక బాలికను పిలిపించి నాపైను వివాహ మాడుటకై బలాత్కారముగ పట్టుకొని పోయిరనుటకై అభియోగము. ఈ పిర్యాదును ఆస్త్రి సంవత్సరము నాపైయొక్క భర్త గడచిన మార్చిలో చేసెను. ఈ అభియోగమును మేజిస్ట్రేటు ఆర్డినెన్సు క్రింద విచారణ చేసి శిక్షించెను. దానిపై జిల్లాలో ప్పుడు మరావాతెచ్చెను. జిల్లాజడ్జిగారు ఆ నేరమి నితక్కువ అయినగాని పదిలచేయుటకు అంగీ కరించి తమతీర్పులో ఆర్డినెన్సు క్రింద గలలో పట్టిన బాలికలు తెలియకుండ భారత దేశీయులకు శాసనము యొక్క అమలులో సం బంధించిన నేరములను విచారించవలెనని చెప్పి ఆజ్ఞలు పంపబడినట్టు తనకు తెలుపబడినదనియు, ఇప్పుడు ఆర్డినెన్సు అమలుకు వచ్చినను నాలుగు నెలల నుండు పుట్టినదనియు చెప్పిరి. ఆర్డినెన్సు క్రింద మేజిస్ట్రేటుగారు విచారణ చేయగలరని అంతియ గాని యున్నగు సులో శిక్షచేయుటకు ప్రమాదమనిరి.

మెట్రిక్ పరీక్షలో జవాబులలో రాజకీయ నినాదములు.

కరాచి, [ఒప్పా ద్వారా]

విశ్వవిద్యాలయపువారలలో సన్నిహిత సంబంధముగలవారలు అనుకొనుచుండే మాటలను వినగా, ఈయేడు మెట్రిక్ పరీక్షలలో విద్యార్థులు వ్రాసిన జవాబుపత్రములలో "ఇన్క్విలాబ్ జిందాబాద్" "మహాత్మాగాంధీకి జేయ్" అనునట్టి నినాదములు నింపబడినవనియు, అందువల్ల ఈయేడు మెట్రిక్ విద్యార్థులనేకులు పరీక్షలలో తప్పిపోగలరనియు తెలియుచున్నది.

ముబారకాపురంలో పండితసన్మానము

ఈగ్రామపు మొ॥ కొత్వాలి గారగు భావనారెడ్డి గారి, బుచ్చిరెడ్డి, నారాయణరెడ్డిగారి బావాదపుత్రిక వివాహము మిక్కిలి వైభవముగా జరిగెను. మనుమడైన భావనారెడ్డిగారు కన్యాదానముచేసిరి. చుట్టుపక్కల ప్రముఖులు బంధుప్రేక్షక బ్రాహ్మణులు మహావైభవముగ భట్టురాజులు పెక్కు మొవలగు వేలకొలదిజనముకు భక్ష్యపానములు వడ్డింపబడెను. భూరిదక్షిణలియ్యబడెను. పండిత చివరమతం వీరభద్రశర్మగారి యుపన్యాసము జరిగి నూటపదార్లతో వస్త్రములతో సన్మానింపబడిరి. కాగిత వెంకటరెడ్డిగారు పురాణ చంద్రశేఖరయ్యగారును శర్మగారిని అందులో సత్కరించిరి. శ్రీనారాయణరెడ్డిగారు ప్రతిసంవత్సరము సద్బ్రాహ్మణులకును మహానుభావులనుగూర్చి భేదభావములేకుండ గొప్పగా అన్నదానము చేయుచు ఈ ప్రాంతమున ప్రఖ్యాతులైనారు. వీరివలన ఇంకను సంఘమునకు గొప్పఉపకారము జరుగు నాశకలదు.

"ఒక విశేషకుడు"

హైదరాబాదు నగరపు ప్రధాన మేజిస్ట్రేటు గారి కోర్టులో పిలిపించువల్ల వచ్చిన నైజాం రైల్వే ఉద్యోగుల సంఘపు ఉపాధ్యక్షుడగు మహమ్మదు హిదాయతుల్లా గారు రూ 200 ల జమానతు పైనను అంతే ముచ్చలికాపైనను వదలిపెట్టబడిరి. వారి పక్షమున మొహియుద్దీను బి. రామకృష్ణారావు గారు వాదించిరి.

సంగారెడ్డి పోయిన వారము హైదరాబాదు (దక్కన్) నగరములో సుల్తాన్ బజారునందు హనుమంతుగుడినందు యిచ్చిన ఉపన్యాసమునకై అక్కడి ప్రజలలో ప్రభుత్వముపైన నిజాంప్రభుత్వముపైనను ద్వేషము కలిగించినందుకు కేసు పోలీసులవారు పెట్టిరి.

...

హైదరాబాదు రేడియోం తెలుగు కార్యక్రమము.

హైదరాబాదు [దక్కన్] రేడియోలో ఈ ఆదివారము రాత్రి సాయంకాలము 7 గంటల నుండి 7-30 గంటలవరకు కార్యక్రమమునందు యుగళ గీతములు, సంగీతము తర్వాత శ్రీ నారాయణరావుగారు 'నాటకరంగ భవిష్యత్' అను విషయమును గురించి ఉపన్యాసము చెప్పెదరు.

...

జాగ్రత్త!

బర్కతపురమునందు కాన్‌స్టేబుల్ నెం. 119 రు యొక్క పత్నియగు బ్రహ్మనందశాస్త్రి అను సతనిని మాధవరం నుండి అలాహీదాచేసినాము. వీరి విషయమున నాకేమి సంబంధము లేనిదని ప్రకటించినాము. ఇకమీద మాకుటుంబ సభ్యులకుగాని పై బ్రహ్మానందశాస్త్రి ఏవిధమైన అప్పులు యిచ్చినను మాకు ఏమాత్రము బాధ్యతయుండదు.

ముం. వై. వేమన అంజయ్య
రిజిష్టరు దర్ఖాస్తు
జిల్లా నిజామాబాదు. వి.

ఉస్మానియా విద్యాపీఠ విద్యార్థుల ఆందోళన

ఉస్మానియా విద్యాపీఠముయొక్క ఇంటర్మీడియేటు, బి.ఏ., బి.ఎస్సీ. పరీక్షల ఫలితములు స్థలాంతరమున ప్రకటించబడినవి. ఉత్తీర్ణులసంఖ్య అతిహీనముగ తక్కువగా ఉండుట వల్ల విద్యార్థులలో ఆందోళన చాల హెచ్చినది. ఈవిషయములో విద్యార్థులకష్టమును తీర్చుటకు ఏమిచేయవలెనో నాయకుల ఆలోచనలు విపరీతముగ హెచ్చినవి. అఖిల హైదరాబాదు విద్యార్థిసంఘముయొక్క కార్యనిర్వాహకులు జూనునెల చేసిన సమావేశమై విద్యాపీఠమువారు పాఠ్యత్రయమా స్నేహపూర్వకంగా పెట్టినప్పుడు పరీక్షలలో విద్యార్థుల జవాబులకు మార్కులు వేయునప్పుడు ఇతరవిద్యాపీఠములవలెనే ఔదార్యము చూపవలసియుండెననియు, అట్లుచేయలేదనియు, ఈరాష్ట్రములో విద్యార్థులలోపమున్నదని గాని, ఉపాధ్యాయులలో లోటు ఉన్నదనిగాని, ఉపాధ్యాయులలో లోటు ఉన్నదనిగాని అనుకొనవీలులేదనియు, అందువల్ల ఈవిద్యాపీఠము తనవిద్యావిధానము మార్చుకొనవలెనని ఉన్నతవిద్యాప్రమాణమును ఆవలంబించుచున్న విధానముగ కనిపించుచున్నదనియు, ఉస్మానియా విద్యాపీఠము పెట్టినమొదటి పరీక్షలలో నూటికి 35 నుండి 40 కంటె ఎక్కువగా ఏనాడును ఉత్తీర్ణులైయుండలేదనియు, ఇతర విద్యాపీఠములలో నూటికి 60 నుండి 80 కంటె తక్కువగా ఎన్నడును ఉత్తీర్ణులైనది లేదనియు, కావున ఉస్మానియావారు తప్పినవారికొంతమందిని ఉత్తీర్ణులజేయుటకు, ఈయేడు మొదలుకొని సంవత్సరమునకు రెండుసార్లు పరీక్షలను పెట్టించుట మంచిదనియు తేలిన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా నష్టమును భరించవలసియుండుననియు ఒక తీర్మానమును ఆమోదించినారు.

మరియు ఈతీర్మానములో విద్యార్థులందరును సంఘముగాచేరి తమన్యాయమునైన కోర్కెలను అధికారులనుండి సాధించుకొనుటకు యత్నించవలెననియు పౌరులును, ప్రజానాయకులును విద్యార్థుల యీయాందోళనమునకు తోడ్పడవలెననియు చెప్పబడినది.

ఇదేసందర్భములో రెడ్డిహాస్టలులో జూన్ 20వ తేదీన ఉస్మానియా గ్రాడ్యుయేట్ల అసోసియేషనువారు ఒక బహిరంగసభను ఏర్పాటు చేయించుచున్నారు. ఆసభలో ఉస్మానియా విద్యాపీఠముయొక్క పరీక్షాఫలితముల కాఠిన్యమునుగురించియు, ఆవిద్యాపీఠపుకళాశాలలలో విద్యార్థులను చేర్చుకొనుచుండె విధానమును అవలంబించుచున్న కాఠిన్యమును గురించియు చర్చ జరుపబడును.

ప్రకటన

ఇందుమూలముగ సమస్తజనులకు తెలియజేయుట ఏమనగా మా జేగంటపల్లి జాగిరు తా॥ సిరిసిల్లా లో వుండబడిన అయికు ఇజారు ఆరవ సామాను లతోసహా చిన్నగ ఆరవ వ ఫల వృక్షములు మొత్తం పాత్రాను పాస్పదు దా విదియాల జగదీశ్వరయ్య సికింద్రాబాదు గార్లనుండి ధరమచేయుటకు వారినుండి ఏ ఆక్షేపణలు చేసుకొనరాదు. దీనిమియములో ఎవరికైనా ఆక్షేపణ యున్నచో వారంరోజులలోపల మాకు తెలుపుకొనవలసిన పత్రికలో ప్రకటించగలరు. ముద్దతు గతించిన తరువాత ప్రమాణ ఆక్షేపణ చేయరాదు. వారి సంగతి విచారింపబడదు.

దస్తు
వెంకట నరసింగరావు
సర్ దేశాయి, కొండన్నపేట.
ఆరుపల్లి శంకరయ్య స్వారు
గా మ శ్ర ష

ఉస్మానియా విద్యాపీఠ పరీక్షాఫలితాల శోధన

హైదరాబాదు (దక్కన్), అమ్మాను 20 ఒకప్రెస్‌నోటు ఇట్లువెలువడినది.-

ఉస్మానియా విద్యాపీఠపు చాన్సెలరుగారు ఈయేడు విద్యాపీఠపరీక్షలలో ఎక్కువమంది తప్పిపోవుటకు కారణములనుగురించి విద్యాపీఠాధికారులు విచారణ చేయవలసినదని ఆజ్ఞ చేసినారు.

నిజాంరాష్ట్రసంస్థాన నీటిపారుదలయొక్క చీఫ్ ఇంజనీరు కంట్రోలుగా 1352 ఫ. అమర్దాదు నుండి సంది 1వ తేదీ రూ 200 నిర్ణయించబడినది. మళ్లీ మార్పినపుడు తెలియజేయబడును.

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల అసోసియేషనువారు ఈసంవత్సరము మొదలుకొని ఉస్మానియా విద్యాపీఠమువారు సంవత్సరానికి రెండుసారులు పరీక్షలను జరుపుట విద్యార్థులకు సౌకర్యముగనుండునని ప్రభుత్వమువారికి విజ్ఞప్తిచేయుచున్నట్లు తెలియుచున్నది.

మీ అంతరాత్మనీ ప్రశ్నలడుగండి

1. విధ్వంసక కృత్యాలెందుకు జరుగుతవి? నాగరికులనువారు నట్టి కృత్యములను సమర్థించగలరా?
2. నాగరికతయంటే ఏమిటి? ఈకాలములో ప్రపంచ కారణమున యుద్ధము మానవ మాయదారి యున్నది యీ జీవిత సౌఖ్యములు — నాగరికతా సౌభాగ్యము కాదా? ఈ నాగరికతా విహ్నములను కాపాడుట ప్రతిమానవుని విధిగాదా?
3. హత్య, అగ్నిప్రమాదము, దొంగతనము, దోపిడి యివి ఈనాగరికతా చిహ్నములౌతాయా? యిట్టి కార్యములు చేయుట దుర్మార్గము నవలంబించుటయేనని భావించుట సరికాదా?
4. రైళ్ళను పట్టాలనుంచి తొలగించుట, విద్యుత్ తంతులను కోయుట, యిండ్లు తగులబెట్టుట, మరియు జననష్టము కలిగించుట, ప్రజాశాంతికిని, ఆస్తికిని నష్టము కలిగించు కృత్యములు కావా? అట్టి కృత్యములు నేరములని మీరు తలచరా? "స్వాతంత్ర్యమనుకొంటే మనము న్యాయసూత్రములకు దాసులమైనాము" అను సిద్ధాంతమును మీరు నమ్మరా? తనతోటివారి ధనప్రాణములకు నష్టము కలిగించు పనులు జరుగకుండ నిరోధించుట ప్రతిమానవునియొక్క విధ్యుక్త విధులలో ఒకటి కాదా?
5. విధ్వంసక కృత్యాలు సాగించువారలు తమ లక్ష్యమును నెరవేర్చుకొనవలెనని చెప్పుకొన్నను వారి కార్యముల ఫలితము మీరు తెలిసినట్లయితే, విధ్వంసకకృత్యాలను, బగడాలమారి పనులను అరికట్టుటయే సర్వోత్తమమగు ప్రయత్నము అయియుండు మీ విధ్యుక్త ధర్మము కాదా?

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.